### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:14

# దేవుని కొరకు ఫలమును ఫలించుట

## (To Bring Forth Fruit Unot God)

రోమా 7:1–6, “సహోదరులారా, మనషుడు బ్రతికినంత కాలమే ధర్మ శాస్త్రమతని మీద ప్రభుత్వము చేయుచున్నదని మీకు తెలియదా? ధర్మశాస్త్రము మీతో మాటలాడుచున్నాను. భర్తగల స్త్రీ, భర్త బ్రతికి యున్నంవరకే ధర్మశాస్త్రము వలన అతనికి బద్ధురాలుగాని, భర్తచనిపోయిన యెడల భర్త విషయమైన ధర్మశాస్త్రము నుండి ఆమె విడుదల పొందును. కాబట్టి భర్త బ్రతికియుండగా ఆమె వేరొక పురుషుని చేరిన యెడల వ్యభిచారిణి అనబడునుగాని, భర్తచనిపోయినయెడల ఆమె ధర్మశాస్త్రములనుండి విడుదల పొందెను గనుక వేరొక పురుషుని వివాహము చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును. కావున నా సహోదరులారా, మనము దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు మృతులలో నుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి. ఏలయనగా మనము శరీర సంబంధులమైయుండినపుడు మరణార్థమై మృతులైతిరి. ఏలయనగా మనము శరీర సంబందులమైయుండినపుడు మరణార్ధమైన ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రము వలనైన పాపేచ్ఛలు మన అవయవములలో కార్యసాధకములైయుండెను. ఇప్పుడైతే దేని చేత నిర్బందింపబడితిమో గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితి గల వారము కాక, ఆత్మానుసారమైన నవీన స్థితి గల వారమై సేవ చేయుచున్నాము.

దీనిని గూర్చి దేవుని ప్రవక్త ఏమి చెప్పాడో మనము విందాము:

అద్భుతములు చేయుటకు నేను ఎంత శక్తిని కలిగియున్నాను అని నీవు ఎన్నడూ నీజీవితమును పరీక్షించుకొనవద్దు, మరియు నేను దేవుని వాక్యములో ఎంతజ్ఞానమును కలిగియున్నానని నీకై నీవు పరీక్ష చేసుకొనవద్దు, కాని ఎల్లప్పుడు నిన్ను నీవు ఈ విధముగా పరీక్షించుకో... నీవు వెనుకకు తిరిగి నీ జీవితమును గూర్చిన జాబితాను తీసికొని, ఇప్పుడు నీవు జీవించుచున్న జీవితములో ఏవిధమైన ఫలమును కలిగియున్నావో నిన్ను నీవు పరిరక్షించుకో చూశావా? కొద్ది కాలము క్రితము నేను యేసును ప్రతిబింబించే ప్రతిబింబించుచున్న క్రైస్తవ జీవితమును గూర్చి భోధించునట్లుగా, (1).

ఈదినము యొక్క వెలుగు నిన్ను ఒక దీనుడైన దేవుని సేవకునిగా లేవనెత్తునట్లు నీవు దేవునికి ప్రార్థించుము, మరియు ఆత్మ యొక్క ఫలము ఎల్లప్పుడును నీలో నిలచియుందనిమ్ము. ఆవిధమైన జీవితమే సువార్తకు యోగ్యమైనది.

సువార్తకు యోగ్యమైన జీవితమును నీవు జీవించే ఒకే ఒక మార్గము సువార్త ద్వారానే, సువార్తలోని ప్రతిభాగము, నీ జీవితములోనికి వచ్చి ఆయన వాగ్దానములను వెనుకకు ప్రతిబింబింపచేయుచూ, వాటిని ఋజువు చేయవలెను. ఈదినము యొక్క వాగ్దానములను ఋజువుచేయుటకు దేవునిని మీలో నివశింపనియ్యండి. యేసు యోహానుకు చెప్పినట్లుగా, "ఇప్పటికి కానిమ్ము యోహాను, అది నిజము. మనము ఈ దినము యొక్క వర్తమానికులము. మరియు దేవుని నీతి యావత్తును మనము నెరవేర్చవలసియున్నది (మత్తయి 3:13–17). మనము ఈదినము యొక్క క్రైస్తవులమైయున్నట్లయితే, మన హృదయములోనికి స్వీకరిద్దాము. ఆయన వాక్యమైయున్నాడు. దానిలో ఏదియు తృణీకరించవద్దు., "అది సత్యము" అని చెప్పుము నీ హృదయములో దానిని ఉంచుము, మరియు నీ మీద వున్న ఆత్మఫలమును గమనించుము. బైబిలులో ఆయన చేసిన ప్రతి వాగ్దానమును నెరవేర్చుము. దేవుడు ఆయన వాక్యమును నెరవేర్చగోరుచున్నాడు, మరియు ఆయనకు చేతులు లేవు, నీ చేతులు నాచేతులు తప్ప. ఆయనకు కన్నులు లేవు, నీకన్నులు నాకన్నులు తప్ప. ఆయనకు నాలుకలేదు, నీనాలుక తప్ప. "నేను ద్రాక్షవల్లిని, మీరు తీగెలు". (యోహాను 15:1–7), తీగెలు ఫలములు కాయును. ద్రాక్షావల్లి కొమ్మలకు బలమును నిచ్చును. ఈ విధమైన జీవితమే యోగ్యమైనది. (2).

ఈదినమున ఆత్మ యొక్క ఫలమేదనగా ప్రేమ, సంతోషము, విశ్వాసము, దీర్ఘశాంతము, దయాళుత్వము, సాత్వికము, సహనము, అన్నీ సహజాతీతమైనవే. (గలతీ 5:22–23)(3).

"దుష్టుల ఆలోచన చొప్పున నడువక

పాపుల మార్గమున నిలువక

అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుడక". (కీర్తన 1వ అధ్యా)

అతడు తన కాలములో ఫలములను ఫలించును (ఆది 1:11), తనఫలములను ఫలించును? దేనిఫలములు? అతని ఫలములు. దాని ఫలములు? అతని సొంత ఫలములు. అది ఏమి ఫలమైయున్నది? బైబిలు, చూశారా? దాని ఫలములన్నియు ఇక్కడ వున్నవి: ప్రేమ– అది బైబిలులో యున్నది: సంతోషము – అది అక్కడ బైబిలులో యున్నది. శక్తి: పరిశుద్ధాత్మ : అవన్నియూ ఇక్కడ వున్నవి: దైవిక స్వస్థత: దేవుని యొక్క వాగ్దానములు. అవే ఫలములు. అతడు దీనిలో నాటబడియున్నట్లైతే, అది అక్కడ వున్నది. అది సరియైన మంచి నేలలో (విశ్వాసములో) నాటబడియున్నది. విశ్వాసము ఏమి చేస్తుంది? విశ్వాసము దానిని పెంచుతుంది. ఆమెన్! ఆమెకు పైకి లేపుటకు ప్రారంభిస్తుంది. చూశారా? అది అంతే దానిని పైకి లేపుతుంది. నిశ్చయముగా! అతడు నీటి కాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును.

ఇప్పుడు, అది ఏరకమైన ఫలమును కాస్తుంది? యోహాను 14:12 యేసు అన్నాడు. "నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును"... ఎందుకు?

అతనిలో అదే వాక్యము వున్నది. అతడు వాక్యమైయున్నాడు. అది నిజమేనా? "నాయందు మీరును, మీయందు నామాటలును నిలిచియున్న యెడల మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును". (యోహాను 15:7).

నదులు ఏమిటవి? తొమ్మిది ఆత్మీయవరములు (1కొరింథీ 12:4-11), ఒకే నీటి యొక్క నదులు. ఒకే ఆత్మ -ఒకేనీరు-కాని తొమ్మిది విధములైన మూలముల నుండి వచ్చుచున్నవి. నీటి యొక్క నదులు, చూశారా? నీటి యొక్క నదులు.... అది అతని ఫలమును తెచ్చును.... (ఆత్మఫలము)... ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును. అతడు చేయునదంతయు సఫలమగును (కీర్తన 1:3) (4),

నిజమైన ద్రాక్షావల్లి మరియు పిచ్చిద్రాక్షావల్లి ఒకే అభిషేకమును కలిగియుండెను. ఆరెండిటిమీద అదే నీరు పడినది. (మత్తయి 5:43-45), ఆశ్చర్యము లేదు, సాధ్యమైన యెడల ఏర్పర్చబడ్డవారిని సహితము మోసపుచ్చును (మత్తయి 24:24).

గమనించండి. వారు ఒకే విధముగా కనబడ్డారు. వారు ఒకే రీతిగా అభిషేకించబడ్డారు. కాని గమనించండి, "వారి ఫలముల ద్వారా మీరు వారిని కనుగొందురు"... (మత్తయి 7:15- 20). అది నారింజ చెట్టు అని మీరు ఎలా కనుగొంటారు? కారణము అది ద్రాక్షా ఫలములను కాయుచున్నది. అది మొదటి దానివలె లేదు. మరియు ఒక సంఘము, యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఒకే రీతిగా యున్నాడని చెప్పుచూ, ఆయన శక్తిని, ఆయన కార్యములను, ఆయన వాక్యమును నిరాకరిస్తే... యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన సంఘము, యేసుక్రీస్తు చేదిన కార్యములనే చేస్తుంది. అది యేసు క్రీస్తు యొక్క జీవమును కలిగియుంటుంది. కాని అది ఆజీవమును కలిగియుండకపోతే... దానిలోనికి జీవము పోయబడినప్పటికీ అది దాని వేరులనుండి ముందుగా నిర్ణయించబడకపోతే ఏమియుకాదు. అది ప్రతిసారి ద్రాక్షా ఫలములను లేక మరే ఇతర ఫలాలను అది ఫలిస్తుంది. కాని వేరులలో జీవము ముందుగా నిర్ణయించబడడినట్లయితే, అది యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడను ఫలమును కలిగియుంటుంది. అది వాక్యమైయుండి వేరుల ద్వారా అది పైకి వస్తున్నట్లయితే, ఆయనే వేరై (%=శీశీ%) యున్నాడు. కాలము యొక్క ఆరంభము. గమనించండి. కాని వారు ఉత్పత్తి చేయునదే అభేధమును తెలియజేస్తుంది. "వారి ఫలముల ద్వారా" "మీరు వారిని తెలిసికొందురని" యేసు అన్నాడు. ద్రాక్షావల్లి మధ్యలో పల్లేరు చెట్టు వున్నప్పటికీ, పల్లేరు చెట్టునుండి ద్రాక్షపండు కోయరు. అది సాధ్యము కావచ్చును, కాని దాని ఫలము దానిని చెప్పును. అది ఏ ఫలము ?

ఆ ఋతువు యొక్క వాక్య ఫలము, ఆదేమైయున్నది. వారి బోధ, దేని యొక్క బోధ? ఋతువుల ప్రకారము బోధ, ఇది ఏ సమయమైయున్నది. మానవుని యొక్క సిద్ధాంతమా, సంఘశాఖ యొక్క సిద్ధాంతమా, లేక ఈఋతువు కొరకైన దేవుని వాక్యమా?...

బిలాము, మోషే మీదవున్న అదే ఆత్మతో అభిషేకించబడియుండెను... మరి బేధము ఏమిటి? మోషే యొక్క బోధ పరిపూర్ణముగా వున్నది. 2వ పేతురు పత్రికలో బైబిలు చెప్పియున్నది, బిలాము బోధనే ఇశ్రాయేలు స్వీకరించిరి, దాని కొరకై దేవుడు వారిని ఎన్నడూ క్షమించలేదు, క్షమించరాని పాపము (సంఖ్యా 25:1-5). వారు దేవుని దీవెనల క్రింద బయటకు వచ్చినప్పటికీ, ఈబలమైన ప్రవక్త ద్వారా దేవుని హస్తము కదులుట మరియు ఖచ్చితముగా అది ఋజువు చేయబడుట వారు చూచినప్పటికీ వారిలో ఒక్కరు కూడా రక్షించబడలేదు, ఏలయనగా మరొక ప్రవక్త వచ్చి దానికి భిన్నమైన భోధనతో, మోషేతో వాదించి మోషే తప్పు అని, ప్రజలకు ఋజువు చేయుటకు ప్రయత్నించాడు... (సంఖ్యా కాండము 16:1-35). దాతాను, కోరహు మరియు అనేకమంది బిలాముతో బిలాము యొక్క సంస్థ వెంబడి వెళ్ళుటకు "మనము మెదడిస్టులమైనా, బాప్టిస్టులమైనా, ప్రెసిటేరియనైనా, లేక పెంతికొస్తుయైనా మరియు ఏదైనప్పటికి, మనమందరము ఒక్కటేయని బోదించిరి. మనము అంతా ఒక్కటే కాదు. ప్రభువు కొరకు పరిశుద్ధులుగా, మీరు చేయబడిన ప్రజలైయున్నారు. ఈదినము యొక్క వాగ్దానఫలమును ఫలించుటకు, వాక్యమునకు మరియు దేవుని ఆత్మకు మీరు ప్రతిష్టించబడియున్నారు. మీరు వారిలో వారు కాదు.

ఇప్పుడు బిలాము యొక్క బోధ... బిలాము యొక్క ప్రవచనము కాదు, ప్రవచనము బాగానేయున్నది. అది దేవుడైయున్నాడు. మీలో ఎంతమంది దానిని నమ్ముతారు? బిలాము యొక్క ప్రవచనము ఖచ్చితముగా నిజము, కారణము అతడు ఇంకేమియు మాట్లాడలేదు. దేవుని అభిషేకము వేరే దేనిని మాట్లాడదు. మరియు అది సత్యమని దానిని దేవుడు ఋజువు చేసియున్నాడు. కాని అది బిలాము యొక్క భోధయైయున్నది. ఇప్పుడు, దానిని మత్తయి 24:24 తో మీరు దానిని పోల్చిచూడండి. అభిషేకించబడిన వారు, కాని వారి యొక్క భోధతప్పైయున్నది. (తిత్వము, అలాంటి విషయములన్నియూ, అవి తప్పు, అది (క్రీస్తు విదోధి) (5)

అది యేసు వచ్చినప్పటికీ సంగతి. యేసు భూమి మీదకు వచ్చిన దినమున, ప్రజలు కేవలము అక్షరార్ధముగా దేవుని వాక్యమును ఎరిగియుండిరి. వారు ఎరిగియుండలేదా? నిశ్చయముగా, కాని పావురపు రెక్కలమీద వారు దేవుని చూచినపుడు, ఆయన ఎవరైయున్నది. వారు ఎరుగక యుండిరి (యోహాను 1:29-34), ఆయన ఏమి చేస్తాడని చెప్పబడియున్నదో. దానినే ఆయన ఖచ్చితముగా చేసెను. మరియు వాక్యము చెప్పిన కార్యములను ఆయన చేసినపుడు, "నేను నాతండ్రి. కార్యములను చేయనియెడల, నన్ను నమ్ముకుడి. " వాక్యము ఏమి చేయునని ఆయన చెప్పాడో, ఆయన సరిగ్గా దానినే చేశాడు. వారి దినములలో వారు. ఎంతో శాస్త్రీయముగా ముందు అడుగు వేసిన మనుషులు, కాని శాస్త్రీయముగానే అజ్ఞానులై బుద్ధిపూర్వకముగా పాపము చేసిరి.

మోహము వారిని గ్రుడ్డివారినిగా చేసినది. వారి దిగంభకత్వమును చూపుటకు వారికి దేవుని వాక్యము కావలెను. ప్రకటన 3లో చెప్పబడినది, "నీకు దృష్టి కలుగునట్లు నీకన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను". (ప్రటకన 3:18).

కాటుక దేవుని వాక్యమైయున్నది. కన్నుల స్వస్థత నిన్ను సహజమైన లోకకార్యముల నుండి, దేవుని శక్తి ద్వారా ఆయన సన్నిధిలోనికి నిన్ను రూపాంతరము చేయును. అప్పుడు మీరు చూడండి. మీరంటారు, "ఒకప్పుడు నేను తప్పిపోయాను, ఇప్పుడు కనగొనబడ్డాను. ఒకప్పుడు నేను గ్రుడ్డివాడను, కాని ఇప్పుడు నేను చూచుచున్నాను. చూశారా? అది భిన్నముగా వున్నది. ఈదినమున సంఘమునకు ఆయన పిలుపు అదియే, అది, "నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్దకొనమని నీకు బుద్ధిచెప్పుచున్నాను."

పరిశుద్ధాత్మ ఒక వ్యక్తి మీదకు వచ్చినపుడు, అక్కడ లోపల ఏదోవున్నది. లోపలనుండియే స్వస్థత వచ్చును. నీలోవున్న ఆత్మనుండి స్వస్థతను రానిమ్ము. అది నిజమైన ఆత్మయైయుండి, అది నిజమైన విత్తనముకు అభిషేకించబడినపుడు, అది ఒక దేవుని కుమారుడు మరియు ఒక దేవుని కుమార్తెగా ఫలించుటకు తప్ప అది దేనినీ చేయరు. కాని నిజమైన ఆత్మ ఒక గురువు విత్తనము పైకి రావచ్చును. గురుగు విత్తనముపై ఆత్మపడును. అది గోధుమ మీదపడి అప్పుడు దానిని ఎట్లు జీవింపచేయునో, గురుగు మీద పడినపుడు కూడా దానిని అట్లే జీవింపచేయును. "కాని వారి ఫలముల వలన మీరు వారిని తెలుసుకొందురు". చూశారా? మనము ఆయన వాక్యమును కాయుచున్న దేవుని ఫలవృక్షమైయున్నాము. (6),

కొన్ని సంవత్సరముల క్రితము పెంతికొస్తు వారిని చూడండి. దాని మీద వారు ఎట్లు వీణ మ్రోగించారో. "మేము సంఘము, మేమే సంఘము అని అన్నారు". సంఘము క్రీస్తు శరీరమైయున్నది. అది వారు ఇతర వ్యక్తుల మధ్య, దేవుని రాజ్యములోనికి జన్మించిన వ్యక్తులైయున్నారు. అది లోపట నుండి బయటకు వస్తుంది. అది దానంతటికి అదే జీవిస్తుంది.

నీవు గొఱ్ఱెలను ఉన్నిని పండించుమని లేక ఉన్నిని ఉత్పత్తి చేయమని అడుగలేవు. నాభావము, గొఱ్ఱెలు ఉన్నిని ఉత్పత్తి చేయనవసరము లేదు. గొఱ్ఱె అంటుంది, "ఇప్పుడు. ఈసంవత్సరము నా యజమాని కొంత ఉన్ని కావాలని కోరుచున్నాడు. నేను ఎడతెరిపి లేకుండా పనిచేయాలి". కాదు, ఆ గొఱ్ఱె చేయవలసినది కేవలము ఒక గొఱ్ఱెగా మిగిలియుండుటయే. అది నిజము. ఉన్ని దానంతట అదే దానిని కలిగివుంటుంది.

ఫలములను ఉత్పత్తి చేయవలసినదిగా మనము అడుగబడలేదు. మనము ఫలమును పండించుటకాదు, కాని ఫలమును కాయవలెను చూశారా? మనము ఫలమును కాయవలసియున్నది. దేవుని వాక్యముతో, నీవు దేవుని ఫలమిచ్చు చెట్టువలె వున్నంత వరకు, దేవుని వాక్యము దానికదే ఋజువు చేస్తుంది. అక్కడ వాక్యము ఉన్నంత కాలము అది ఫలమును కలిగియుంటుంది.

యేసు అన్నాడు, "నాయందు మీరును మీయందు నామాటలును నిలిచియుండిన యెడల మీకేది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును" (యోహాను 15:7) దానిని చూశారా? నీవు దానిని ఉత్పత్తి చేయుటలేదు. దానిని చేయుటకు నీకై నీవు పైకిలేచుటలేదు. నిజానికి సరిగ్గా అది అక్కడే వున్నది. అది ఇంకా ఇంకా ముందుకు వెళుతుంది.

ఇప్పుడు కొందరు వెర్రివారు అగునంతగా దూరము వెళతారు. ఇప్పుడు వారు అవలతవైపుకు వెళతారు. కొంచెము పైకి క్రిందకి ఎరిగినందువల్ల, లేక ఏదో ఒక విధమైన ఉద్రేకము లేక అనుభూతిని పొందినందువల్ల, లేక భాషలతో మాటలాడినందువల్ల, లేక వారు ఇచ్చిన ప్రవచనము సరిగ్గా జరిగినందువలన, అది అంతే అనివారనుకొంటారు. మేము దానిని పొందామని అనుకొంటారు, కాని అది అదికాదు.

యేసు అన్నాడు, ఆ దినమందు అనేకులునన్నుచూచి– ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచించలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములను చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను: 'అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొందని వారితో చెప్పుదును." (మత్తయి 7:21–23)చూశారా? అది అది కాదు. అది అది కాదు, స్నేహితులారా. ఆకారణముచేతనే... భాషలతో మాట్లాడుటనేను నమ్ముతాను, కాని భాషలతో మాట్లాడుటయే పరిశుద్ధాత్మ పొందిన ఋజువని నేను నమ్మను. లేదండి. ఆత్మ యొక్క ఫలమే పరిశుద్ధాత్మను పొందియున్నట్లు ఋజువైయున్నది.

ఒక మనిషి, తిరిగి జన్మించినపుడే (యోహాను 3:1–8). అతడు తిరిగి జన్మించినపుడు, దేవుని జీవము అతనిలో నివశిస్తుంది. అప్పుడు ఆత్మ ఫలములు వెంబడిస్తాయి. అది ప్రేమ, సంతోషము, సమాదానము, దీర్ఘశాంతము, మంచితనము, మృదుత్వము, సహనము, అతడు. క్రీస్తు యేసులో నూతన సృష్టిగా మారతాడు (11 కొరిందీ 5:17). అతడు దేవునిలో భాగమైయున్నాడు, ఒక దేవుని కుమారుడు, దేవుడు ఎలా చనిపోదో అతడును ఎంతమాత్రము చనిపోదు. అతడు నిత్యమైన, అమర్త్యమైన జీవమును కలిగియున్నాడు. మరియు అతడు చనిపోడు. యేసు అన్నాడు. యేసు అన్నాడు, "నా మాటలు విని నన్ను పంపినవాని యందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాని యున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". (యోహాను 5:24) (8).

మీరు చూశారా, ఆకారణము చేతనే, పెంతికొస్తు సోదరులు చెప్పినట్లుగా, "ఒకడు భాషలతో మాట్లాడిట్లైతే, అతడు పరిశుద్ధాత్మను కలిగియున్నాడను వానదనతో నేను సమ్మతించను. అతడు పరిశుద్ధాత్మను కలిగియున్నట్లుగా అది సూచన కాదు. చూశారా?

దయ్యములు ఎంతో వేగముగా మాట్లాడుచూ, మానవ పుర్రెలలో నుండి రక్తము త్రాగుచూ, దయ్యమును పిలుచుట నేను విన్నాను.

అమెరికా తెగవారైన ఇండియన్లు పాములను వారి మెడచుట్టూ వేసుకొని వర్షపు డాన్సులలో అరిజోనాలో నేను చూశాను. వారి చేతులను పైకి ఎత్తి, చుట్టూ పరుగెత్తుట నేను చూశాను. ఒక మాంత్రికుడు వచ్చి తన్నుతాను ఈటెతో పొడుచుకొని, ఒక పెన్సిల్ క్రింద పడవేయును. మరియు ఆపెన్సిలు అన్యభాషలు వ్రాయగా, అతడు దానికి తర్జుమా ఇస్తాడు. కాబట్టి, చూశారా? కాబట్టి అది నాకు చెప్పవద్దు. నేను దానితో ఎంతో విసిగిపోయాను.

ఆత్మ యొక్క ఫలమే ఋజువువైయున్నది... యేసు అన్నాడు. "వారి ఫలములను బట్టి (భాషలు కాదు ఉద్రేకములు కాదు కాని) మీరు వారిని తెలుసుకొందురు". కాబట్టి అది ఆత్మయొక్క ఫలమైయున్నది.

అది దీనత్వముతో, మాధుర్యముతో, ప్రతిరోజు అదే రీతిగా దేవుడు తన్నుతాను విప్పుకొనుచున్నాడు. దేవుని వాక్యముతో తిన్నగా నిలబడే వ్యక్తిలో ఏదోవున్నది. ప్రతిసారి అతడు వాక్యమును చూచినప్పుడల్లా, దానిని "ఆమెన్"తో అతడు గురుతులు పెడతాడు. మిగిలిన వారు ఏమనుకొన్నప్పటికి ఫరవాలేదు.. అతడు దానిని నమ్మను. మీరు చూశారా? (7)

నీవు తిరిగి జన్మించినపుడు, దేవుడు నిన్ను ఋజువు చేస్తాడు. ఆరీతిగానే దేవుడు తన స్వభావమునంతయూ ఋజువు చేయును. ఆరీతిగానే ఆయన సేవను ఆయన ఋజువు చేయును. అది నిజము. ఆయన ప్రకృతిని ఋజువుచేసిన రీతిగానే, ఆయన సేవకులందరూ ఋజువు చేయబడతారు. అది అత్తి చెట్టు అని నీకు ఎలాగు తెలియును? కారణము అది. అత్తి పండ్లు కాయుచున్నది. అది ఒక యాపిలు చెట్టు అని నీకు ఎలాగు తెలియును. కారణము అది అత్తి పండ్లు కాయుచున్నందువలన, అది ఒక క్రైస్తవుడని నీకు ఎలాగు తెలియును? క్రైస్తవగురుతును అది కలిగియున్నది. క్రైస్తవ జీవితము దానిలో నుండి వస్తుంది. అతడు బోధకుదని నీకు ఎలాగు తెలియును? వాక్యము ఆయన నుండి వచ్చును. అతడు ఒక ప్రవక్త అని నీకు ఎలా తెలియును? వాక్యము అతని ద్వారా వస్తుంది, సాక్ష్యమును కలిగియుంటుంది, అదే ఋజువు. అది దానినదే ఋజువుచేస్తుంది. అది ఎలా దానిని చేసినది?. అది చనిపోయినపుడు అది ఒకటిగా మారుతుంది. అది నిజము. మనము చనిపోయి, క్రీస్తు యేసునందు నూతన సృష్టిగా మారినపుడు, అది మన పిలుపుతో వెళుతుంది. మనపిలుపుతో మనము నిలిచియుంటాము. మనము ఆయన సేవకులమైనపుడు, ఆత్మఫలములు మనలను వెంబడిస్తాయి. మనము తిరిగి జన్మించినపుడు, క్రీస్తు జీవముతో కూడిన ఫలములు మనలను వెంబడించును. అది నిజము. అది అత్తిచెట్టు అని నీకు ఎలాగు తెలియును? అది అత్తిపండ్లును కలిగియున్నది. అతడు క్రైస్తవుడని నీవు ఎలా తెలుసుకొంటావు? అతడు క్రీస్తువలె జీవించును, పాపమంతటికి పైగా జయజీవితమును జీవించును.

అతడు ఏమి చేస్తాడు, "నేను ఏమి చేశానో చూడు?" అంటాడు. క్రీస్తు దానిని చేయలేదు, అంటాడు. అతడు ఘనతనంతయూ తండ్రికే ఇస్తాడు. అది నిజము. ఆరీతిగానే నీవు దానిని తెలుసుకొంటావు. వారి ఫలముల ద్వారా మీరు వారిని తెలుసుకొంటారు". అందుకు యేసు అతనితో ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేదని నిశ్చయముగా చెప్పుచున్నాననెను (యోహాను 3:3)(9).

ఆత్మయొక్క ఫలము తప్ప, పరిశుద్ధాత్మ పొందిన ఋజువుగా బైబిలులో ఏదీ విడిచిపెట్టబడలేదు. ఏస్థలములోనైనా యేసు ఆరీతిగా చెప్పినాడేమో కనుగొనండి. అవునండి. పరిశుద్ధాత్మ యొక్క ఋజువు నీ యొక్క ఋజవు నీయొక్క ఆత్మఫలమై యున్నది. యేసు ఆరీతిగా చెప్పాడు. "వారి ఫలముల వలన మీరు వారిని తెలుసుకొందురు". మరియు ఆత్మ యొక్క ఫలమేదనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, మంచినతము, శాంతి, మృదుత్వము, దీనత్వము, మరియు శత్రువు యొక్కఫలము శతృత్వమై యున్నది. ద్వేషము, పగ, కలహము ఇలాంటివి. అది శత్రువు యొక్క ఫలము కాబట్టి నీవు దేవునితో ఎక్కడ నిలబడి యున్నావో, నీవు జీవించుచున్న జీవితము ద్వారా విమర్శ చేసికొనుము.

నీ హృదయమంతయూ ఆయనతో ప్రేమనికలిగియున్నటైతే, నీవు ఆయనను ప్రేమిస్తున్నట్లయితే, మరియు మృదువుగా దిన దినము నీవు ఆయనతో జీవిస్తున్నట్లయితే నీకు తెలుసు నీవు మరణములో నుండి జీవములోనికి దాటియున్నావు. అది అలా వుండకపోతే, మరియు నీవు మరణముతో నుండి జీవములోనికి దాటియున్నావు. అది అలా వుండకపోతే, మరియు నీవు వేరుగా ఉంటే, నీవు ఒక క్రైస్తవునిగా నటించుచున్నావు. అది నిజము. శరీరసంబంధమైన అనుకరణలన్నియు నిశ్చయముగా బహిర్గతము చేయబడును, మనకు అది తెలియును.

కాని ఆయన యోగ్యతాపత్రములు ఏమిటి? ఆయనతో వాక్యమున్నది, ఆదినమునకు వాగ్దానము చేయబడిన వాక్యము ఆయన ద్వారా జీవించుచున్నది. ఆయన అన్నాడు, "నాలో పాపమున్నదని మీలో ఎవరు రూపించగలరు? నేను ఏమైతే చెప్పియున్నానో అది జరుగలేదని మీలో ఎవరు చెప్పగలరు? కారణము ఆయన ప్రభువునకు ఒక ప్రత్యేకమైన నజరేయునిని చూపెంచును. ఆయన తాను స్వయముగా శరీరములో ప్రభువైయున్నాడు. (12).

కాబట్టి నీవు అలాటి జీవితమును జీవించవద్దు. నీవు జీవించవలసిన పనిలేదు. పైనున్న ఆకాశములన్నియు చక్కగా మధార్ధముగా ఉన్నప్పుడు, నీవు ఎందుకు అసలైన దానికి మారుగా ఒక ప్రత్యామ్నాయమును అంగీకరిస్తావు. నన్ను దేవునినే తీసికోనిమ్ము, అదే నీకు కావాలి.. 35 (10).

ఇప్పుడు గమనించండి, మొదటిసారి వలె, ఆయన మొదటి సంఘమును ప్రారంభించినపుడు, దానిని రోమా గొంగళిపురుగు తిని వేసినది. విశ్వాసము ద్వారా

నీతిమంతులుగా తీర్చబడుటను ఆయన మరలా ప్రారంభించెను. యోహాను సువార్త 17వ అధ్యాయములో 17వ వచనములో యేసు అన్నాడు. “సత్యమందువారిని శు ద్ధిచేయుము, నీవాక్యమే సత్యము”. సంఘమునకు రెండవ పని శుద్దీకరణము, నీతీకరణము తరువాత శు ద్దీకరణము, మరియు వారు శుద్దీకరించబడిన తరువాత, యెరుషలేము పట్టణములో కనిపెట్టుడని ఆయన వారికి చెప్పెను. (లూకా 24:49), పైనుండి వారు శక్తిని పొందువరకు, అక్కడ ఆయన చెట్టుకు జన్మనిచ్చెను. పరిశుద్ధాత్మ, పెంతికోస్తు, నీతీకరణము, శుద్దీకరణము, పరిశుద్ధాత్మ, బాప్తీస్మము మరియు తరువాత క్రీస్తు దానిలోనికి వచ్చి ఫలములను ఫలించును. ఆమెన్. అది నిజమేనా? (రోమా 6:20-22). (11).

పరిసయ్యులు, సద్దూ కయ్యులు, గొప్పవ్యక్తులు, పరిశుద్ధులు, మంచిమనుషులు, దీనులు, యేసు వినియోగించిన దానికంటే ఎక్కువ ఆత్మఫలమును కలిగి ఉండిరి.

మీ యాజకుడు ఎన్నడైనా ఆరీతిగా కనపడటం మీరు చూశారా? “ఇప్పుడు ఆత్మఫలము ఎక్కడ వున్నది” చూడండి? భాషలు మాటలాడుట ద్వారాకాదు, ఆత్మతో నాట్యము చేయుట ద్వారాకాదు, సంఘముతో చేరుటద్వారా కాదు, ఆత్మఫలము ద్వారా కాదు, క్రైస్తవసైన్సు మీలో ప్రతి ఒక్కరిని ఊపరితిరుగకుండా చేసి, చివరకు యేసు దైవికమైనవాడు కాదని నిరాకరించుదురు. అది కాదు, అది వాక్యమును జీవించుటయైయున్నది. అది అక్కడే వున్నది. వారు చూచి ఉన్నట్లయితే, ఆయన మెస్సమామై యున్నాడు. ఆయన మెసయ్యామైయున్నాడు. ఆయన ప్రత్యక్ష పర్చబడిన జీవించుచున్న వాక్యమైయున్నాడు. ఒక మనిషిలోదేవుని ఆత్మవున్నట్లయితే లేక ఒకస్త్రీలో దేవుని ఆత్మ ఉన్నట్లయితే, వారిలో వాక్యము తిన్నగా జీవించును. అదే గుండెచప్పుడు, ముందు నిర్ణయించబడినది. ఏలయనగా ప్రభువుయొక్క వాక్యము వారి యొద్దకు వస్తుంది, అప్పుడు వారు ప్రజలకు వాక్యమైయున్నారు. ప్రజలందరిచేత చదవబడు పత్రికలైయున్నారు (11 కొరింధీ 3:1-3). అది నిజవేునా? ఇప్పుడు మూడవ ఈడప్పు ప్రారంభమైయుండలేదా? (13).

ఆత్మయొక్క ఫలము ఏమైయున్నది? వాగ్దాన వాక్యమును ప్రత్యక్షపర్చుటయే ఆత్మయొక్క ఫలము. కేవలము దానిని వారు చూచుటకు ఆగియుంటే బాగుండేది. వారు కలిగియుండినవాటిని ఆయన కలిగిలేదు, ఆత్మవలము లేక మరేదియు ఆయన కలిగియుండలేదు. కాని ఆదినమునకు వాగ్దానము చేయబడిన వాక్యము, దానికదే ప్రత్యక్షపర్చబడుచుండెను, అది ఈఘడియ యొక్క ఖచ్చితమైన వెలుగైయున్నది. అది అదేయైయున్నది.

నీకు ఎంత విద్య ఉన్నప్పటికీ, నీవు ఎంత దయగా ఉన్నప్పటికీ, నీవు ఎంత భాషలతో మాటలాడినప్పటికీ, నీవు ఎంత దయగా వున్నప్పటికీ, నీవు సమస్తమును కలిగియున్నప్పటికీ, ఉపయోగము లేదు. ఆఘడియ యొక్క వాక్యము, నీముందు ప్రత్యక్షపర్చబడినపుడు, నీవు ఆవాక్యమును అంగీకరించనంత వరకు, నీవు అదే దుర్దశలో ఉన్నావు..

తండ్రీ, ఆగొప్పదినము వరకు, నీకృప ద్వారా వారిని కాయుమని నేను ప్రార్ధన చేస్తున్నాను. బహుశా రేపే ఒకవేళ వారు నీ సముఖములో నిలబడవలసియున్నదేమో. వారు ఇది వరకు ఏమి చేసినప్పటికీ, వారు ఎంత యదార్ధముగా ఉన్నప్పటికీ, వారు ఎంత రాజభక్తిగా ఉన్నప్పటికీ, వారు ఎంత చక్కగా బట్టలు ధరించినప్పటికీ, వారు చక్కగా ప్రవర్తించినప్పటికీ మరియు ప్రతిసంఘములో చేరినప్పటికీ ఏమీ లాభములేదు, వారు నశిస్తారు. మేము తెచ్చునది. మాచేతులలో ఏమియు లేదు. మేము చేసేదేదియు మాకే ఏ యోగ్యతను తేలేదు. మేము కేవలము నీకృపయందు నమ్మికకలిగియున్నాము. మేము దానిని చేచినపుడు, మాజీవితము మారిపోతుంది, మరియు మేము క్రీస్తు ఫలములను ఫలిస్తాము. (15).

=వటవతీవఊ౹వం:

1. పేలు క్రీస్తుకు ఒక ఖైదీ. పేజి. 8.
2. నీ జీవితం సువార్తకు యోగ్యమైనదా? పేరా 271-272
3. స్పష్టముకాని బూరధ్వని. పేరా. 39.
4. జ్ఞానము విశ్వాసమును ఎదుర్కొనుము. పేజి. 47/46.
5. అంత్యకాలంలోని అభిషిక్తులు. పేరా, 57-29, 67-71.
6. రూపాంతరపుశక్తి (65-1031వీ) పేరా. 2712-1761
7. దేవుడు సామాన్యతలో ఉండెను. పేజి. 38-39.
8. ఉండండి (57-0518) పేరా. 41.
9. నీవు తప్పక తిరిగి జన్మించవలెను. పేరా. 187.
10. హెబ్రీ. 6వ. అధ్యా. భాగం. 2. పేరా. 495-496.
11. వధువు వృక్షం యొక్క పునరుద్ధరణ. పేజి. 68.
12. దేవుని వాక్యము ఒక సంపుర్ణ ఏర్పాటును కోరును. పేరా. 66-67.
13. ఇప్పుడు చెరలో ఉన్న ఆత్మలు. పేజి. 50-51.
14. నమ్మలేని నిజము. పేరా. 229-232.
15. సోలోమోను కంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు (58-0625) పేరా. 56.